# జీవితం...జాతకం

**తొమ్మిది గ్రహాలు... పన్నెండు రాశులు... ఇరవయ్యేడు నక్షత్రాలు... పరిభ్రమిస్తూ నిర్దేశిస్తున్న మనిషి జీవిత కథలు**

## సన్యాస యోగం

"మా వాడిని బాగు చేయడం ఎలాగో నాకు తోచడంలేదు. మీరే ఏదో ఉపాయం చెప్పాలి."

శ్రీనాధ్‌ని దాదాపుగా ప్రాధేయపడుతున్న ఆ ముసలాయన వైపు చూసాను. అతని పక్కనే అతని కొడుకు, ముప్ఫై ఏళ్ళ పైన వుంటాయి. నిర్లక్ష్యంగా కూర్చుని వేలికి వున్న ఉంగరాన్ని అటూ ఇటూ కదుపుతూ కూర్చున్నాడు.

శ్రీనాధ్ ఆ అబ్బాయి జాతకాన్ని పరిశీలించి నిట్టూర్చాడు.

ఆ అబ్బాయి శ్రీనాధ్‌వైపు చూసి నవ్వాడు.

"మా నాన్న అనవసరంగా కంగారు పడుతున్నాడు. నా జాతకం చూసి నా ఫ్రెండు చెప్పాడు, నా నవమాధిపతి శుభ సంబంధమొంది దశమమందున్నాడని, కాబట్టి స్వశక్తి లేకుండానే నాకు రాజ్యాధికారం లభిస్తుంది."

"రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి. నీకే రాజ్యాధికారం వస్తుంది నా మొహం" అరిచాడు తండ్రి.

"చూడు నాన్నా. చిన్నప్పటినుంచీ నాకేం చేతకాదని తిడుతూ వచ్చావు. ఇప్పుడు నా జాతకంలో నాకు రాజయోగం వుందని తెలిసి అసూయతో కుళ్ళుతున్నావు."

నాకు విచిత్రంగా వుంది ఈ తండ్రీ కొడుకుల సంభాషణ.

"ఎవరికైనా కష్టపడకుండా ఏమైనా వస్తుందా?" చిరాకుపడ్డాడు తండ్రి.

"పూర్వజన్మలో పుణ్యం చేసుకున్నా నాన్నా. ఈ జన్మలో అనుభవిస్తాను."

"మరి నేనేం పాపం చేసాను, నీలాంటి కొడుకును కన్నాను?"

"నువ్వు తొందరపడకు. నాకు ఓ పదివేలియ్యి చాలు. నా ఫ్రెండు చెప్పినట్లు ఉంగరం చేయించి వేసుకుంటాను."

"చూడండి. వీడి ఫ్రెండెవడో ఏదో ఉంగరం వేసుకోనీ దశ తిరుగుతుంది అని చెప్పాడుట. చంపుతున్నాడు నన్ను."

"వాడు ఉట్టివాడుకాదు నాన్నా. కౌన్‌బరేగా కరోర్‌పతి ఆరంభించే ముందు అమితాబ్‌బచ్చన్‌కు ఉంగరాన్ని మార్చింది నా ఫ్రెండే. అంత గొప్పవాడు."

నేను శ్రీనాధ్‌వైపు చూసాను 'నిజమా' అన్నట్లు.

శ్రీనాధ్ నవ్వాడు.

"ఉంగరం వేసుకుంటే నీ దశ మారుతుందని చెప్పాడా?"

"తప్పకుండా మారుతుందన్నాడు. అమితాబ్ చూడండి. అప్పుల్లో ఉండేవాడు. ఉంగరం మార్చడం వల్ల ఎలా మారిపోయాడో!" ఆ అబ్బాయి కళ్ళు మెరుస్తున్నాయి.

"కానీ నీకు ఎటువంటి కష్టం పడకుండా రాజయోగం వస్తుందన్నాడన్నావు?"

"అవును."

"మరి ఈ ఉంగరం మార్చడం మాత్రం ఎందుకు? నీకు రావలసింది నీకు వచ్చి తీరాలి."

ఆ అబ్బాయి గుటకలు మింగాడు.

"కానీ... గ్రహాలకు శాంతి..."

"అంటే నువ్వేదో పని చేస్తున్నట్టే కదా?"

"అవును."

"ఆ గ్రహాలకు శాంతి చేసే బదులు నీకే అంశం మీద పట్టు వుందో ఆలోచించి నీ శక్తులను ఆవైపు మళ్లించు. గ్రహాలు అవే నీ వైపు దృష్టిని మార్చుకుంటాయి."

ఆ అబ్బాయి కోపంగా లేచాడు.

"నాన్నా! నీకు డబ్బులివ్వడం ఇష్టం లేకపోతే చెప్పవచ్చుకదా. ఇటువంటివాళ్ళముందు నన్ను వెధవను చేసి ఆట పట్టిస్తేగానీ నీకు శాంతి కలగదేమో" అని అరచి విసవిసా బయటకు వెళ్ళిపోయాడు.

ఆ ముసలాయన 'ఇదీ వరుస' అన్నట్లు శ్రీనాధ్‌వైపు చూసి వెళ్ళిపోయాడు.

నేను నవ్వాను "నాకు వీళ్లద్దరి సంబంధం విచిత్రంగా అనిపిస్తోంది" అన్నాను.

"విచిత్రమేంలేదు. సాధారణంగా తల్లిదండ్రులకు సంతానానికి మధ్య ఎంత ప్రేమ వున్నా వైర భావన అంతర్గతంగా వుంటుంది."

"అదేమిటి?"

"ఫ్రాయిడ్ చెప్పిన కాంప్లెక్సులు ఒక కారణమైతే, తల్లిదండ్రులు తమ తీరని కోరికలను పిల్లల ద్వారా తీర్చుకోవాలనీ, తాము పడ్డ కష్టాలు పిల్లలు పడకూడదని తాపత్రయపడుతూ పడే ఆరాటాలు మరి కొన్ని కారణాలు. దీనివల్ల ఒక దశలో పిల్లవాడు, తల్లిదండ్రులు తమ ఇష్టాన్ని తనకు దూరం చేసే శత్రువులని భావించడం జరుగుతుంది. దాంతో తానేం చేస్తే వాళ్ళు బాధపడతారో తెలుసుకుని అదే చేసి వాళ్ళ [illegible] ఆనందిస్తాడు."

శ్రీనాధ్ మాటలు నేను అర్థం చేసుకునే లోపల ఓ వ్యక్తి గదిలోకి అడుగుపెట్టాడు.

అతని ముఖం గంభీరంగా వుంది. దుస్తులు సాదాసీదాగా వున్నా అతడిని చూడగానే ఇతను ఓ ప్రత్యేక వ్యక్తి అనిపిస్తోంది. అంతేకాదు మనసులో ఓ రకమైన భీతి, గౌరవం కలుగుతున్నాయి. అతడిని చూడగానే శ్రీనాధ్ లేచి నిలబడి నమస్కరించాడు మర్యాదగా.

నేను ఆశ్చర్యపోయాను. శ్రీనాధ్ మనుషులను గౌరవించడం సాధారణమే. కానీ ఇలా, ఇంతగా గౌరవించడం నేనెప్పుడూ చూడలేదు. పైగా ఆ వ్యక్తి వయసు కూడా అంతగా వున్నట్లు లేదు.

అతను నవ్వాడు. గది వెలుగుతో నిండినట్లనిపించింది.

"ఎప్పుడు వచ్చారు?" మర్యాదగా అడిగాడు శ్రీనాధ్.

ఆ వ్యక్తి నవ్వాడు. చాలా శాంతంగా ఉందా నవ్వు. అది చూడగానే ఈ మనిషి నిజంగా ఎంతో ప్రశాంతంగా, ఆనందంగా వున్నాడని అర్థమవుతుంది.

"ప్రొద్దునే వచ్చాను. సాయంత్రం వెళ్లిపోవాలి. మళ్లీ ఎప్పుడు వస్తానో తెలియదు. ఓసారి కలసి వెళ్దామని వచ్చాను" మాటలు ముక్కలు ముక్కలుగా మాట్లాడినా తొందర కనబడడంలేదు.

"నాన్నగారు పోయారని విన్నాను" అన్నాడు శ్రీనాధ్.

"నాకే చదువులు, పరీక్షలు, మార్కులలో అర్థం కనబడడం లేదు. ఏదో పనికిరాని విషయాలు బట్టీపట్టి రాయాలి. అవి రాస్తే మార్కులిస్తారు. ఆ మార్కులొస్తే నాకు ఉద్యోగాలొస్తాయి. తిండి సంపాదించడం కోసం ఇన్నేళ్ళు ఇంత శ్రమపడి చదవాలా? నాకసలీ సమాజం అంతా అసహజంగా అనిపిస్తోంది. తిండి సంపాదించడం కోసం బ్రతుకంతా సంకెళ్లలో గడిపేస్తున్నామనిపిస్తోంది. పశువులు, పక్షులు ఎంత హాయిగా, స్వేచ్ఛగా బ్రతుకుతున్నాయో చూడండి.



అతను చిరునవ్వు నవ్వాడు.

''అందుకే వచ్చాను. చివరివరకూ ఆయనకు ఆనందాన్ని కలిగించలేకపోయాను. నామీద బెంగతోనే పోయాడంటాడు అన్నయ్య.''

కాసేపు మౌనంగా వున్నారిద్దరూ.

అంతలో నాకు హఠాత్తుగా గుర్తుకు వచ్చింది. ఇతను... ఇతను విష్ణుప్రసాద్.

• • •

విష్ణుప్రసాద్ తండ్రి శివప్రసాద్ నాకు బాగా తెలుసు. ఆయన పరమ భక్తుడు. మెలకువగా వున్న ప్రతి క్షణం అతని పెదవులపై భగవన్నామం కదలాడుతూ వుండేది. కలలో కూడా భగవంతుడు కనిపించేవాడని చెప్తాడు. ఆయనకు ఇద్దరు కొడుకులు. పెద్దవాడు రాంప్రసాద్. రెండవవాడు విష్ణుప్రసాద్. రాంప్రసాద్ గురించి ఆయన ఎప్పుడూ బెంగపడలేదు. బుద్ధిమంతుడు, బుద్ధిగా చదువుకున్నాడు. మంచి ఉద్యోగం సంపాదించాడు. పెళ్ళి చేసుకున్నాడు. పిల్లాపాపలతో హాయిగా ఉంటున్నాడు.

శివప్రసాద్‌కు బెంగ అంతా విష్ణు గురించే. విష్ణు రాంప్రసాద్‌కు పూర్తిగా వ్యతిరేకి. అల్లరి ముందు పుట్టి విష్ణు తరువాత పుట్టేడనిపిస్తుంది. నాకీ సంగతి దాదాపుగా పదేళ్ళక్రితం శివప్రసాద్, విష్ణు జాతకం తీసుకుని శ్రీనాధ్ దగ్గరకు వచ్చినప్పుడు తెలిసింది.

ఆయన శ్రీనాధ్ ముందు విష్ణు జాతకం పెట్టి ''ఈ వెధవ ఎందుకైనా పనికి వస్తాడేమో చెప్పండి. ఎప్పుడూ ఫ్రెండ్సంటూ బయట తిరుగుతూ వుంటాడు. తాగుడు వుందని అనుమానం. ఇవన్నీ ఒక ఎత్తు, అమ్మాయిల వెంట అదీ మామూలు అమ్మాయిలు కాదు, అటువంటి వాళ్ళవెంట తిరుగుతున్నాడని తెలిసింది. అడిగితే ఏమీ చెప్పడు. చెట్టంతవాడు, చెయ్యెత్తినా అందడు. తిట్టనా, కొట్టనా? పోనీ ఏమీ తెలియని వాడుకాదు. ఏం చేయాలి? వీడేమౌతాడో అన్న బెంగతో ఛస్తున్నాను. అదే రాంప్రసాద్ చూడండి. ఒక్క రోజు వాడి గురించి బాధపడలేదు. వీడే బ్రతుకు దుర్భరం చేసేసాడు'' అంటూ ఒక్క గుక్కలో తన వేదనను వెళ్ళగ్రక్కేసాడు.

శ్రీనాధ్ అతని జాతకం క్షుణ్ణంగా పరిశీలించాడు.

''మీవాడి జాతకం చాలా విచిత్రంగా వుంది'' అని మళ్ళీ తనలో తనే ఏదో ఆలోచించుకుని మృదువుగా చెప్పాడు ''బలహీనుడైన లగ్నాధిపతిని చంద్రుడు, శుక్రుడు వీక్షిస్తున్నారు,. మీవాడికి ధనం వుండదు.''

''అది తెలుస్తూనే వుంది. డబ్బు చేతిలో పడితే చాలు ఖర్చయిపోతేగానీ నిద్రపోడు.''

''అయితే ఈ స్థితిలో ఉచ్ఛాంగను పొందిన గ్రహం చంద్రుని వీక్షిస్తోంది.''

''అంటే?''

''ఇది సన్యాస యోగాన్ని సూచిస్తుంది.''

చాలాసేపు గదిలో నిశ్శబ్దం నిండింది,.

చివరికి శివప్రసాద్ నిట్టూర్చి ''బాగుంది. భ్రష్టుడు సన్యాసి అవుతాడా? జాతకం చెప్పమంటే జోకులేస్తున్నారు. పరాచికాలకు నేనే దొరికానా?'' అన్నాడు బాధగా.

''చూడండి. జీవితం ఎంతగా ఊహకు అందుతుందో అంతగా అనూహ్యమైంది. ఈ ఊహకందని విషయాలే జీవితాన్ని మరింత ప్రియంగా చేస్తాయి.''

''మీరోసారి మావాడిని చూడండి. తరువాత మీ అభిప్రాయాన్ని మార్చుకుని సరైన జాతకం చెప్తారు'' అని లేచాడు శివప్రసాద్.

మరుసటిరోజు విష్ణు వచ్చాడు.

జీన్స్ పాంట్, వదులుగా వేలాడే టీషర్టు, నోట్లో బబుల్‌గమ్, చెవులకు పోగులు, విచిత్రమైన హెయిర్ స్టైల్. అమెరికన్ కల్చర్‌లో స్నానం చేసివచ్చిన ఆధునిక యువతకు ప్రతిరూపం అన్నట్లు ఉన్నాడు విష్ణు.

శ్రీనాధ్ అతడితో సంభాషణ ఆరంభించడు,.

నాకు చాలా ఆశ్చర్యం అనిపించింది, శ్రీనాధ్ ఆ అబ్బాయితో మాట్లాడే విధానమే వేరుగా వుంది. అన్నీ అల్లరిచిల్లర విషయాలే. ముందు నిర్లక్ష్యంగా మాట్లాడిన ఆ అబ్బాయి రానురాను శ్రీనాధ్‌తో గౌరవంగా, ఆత్మీయంగా మాట్లాడడం ఆరంభించాడు.

నెమ్మది నెమ్మదిగా మనసులో మాటలు బయటకు రావడం ఆరంభమయింది.

''నాన్నగారికి రాంప్రాద్ అంటేనే ఇష్టం. వాడేం చేసినా ఆయనకు నచ్చుతుంది. నేను చేసేవన్నీ తప్పుడు పనులుగా కనిపిస్తాయి.''

నాకీ మానవ సంబంధాలు విచిత్రంగా కనిపిస్తున్నాయి. మనిషి పుట్టడమే ఓ విచిత్రం. ఆ తరువాత ఈ బంధాలు, నమ్మకాలు, బాధ్యతలు ఇవి ఇంకా విచిత్రం.

''నాకీ చదువులు, పరీక్షలు, మార్కులలో అర్థం కనబడడంలేదు. ఏదో పనికిరాని విషయాలు బట్టీపట్టి రాయాలి. అవి రాస్తే మార్కులిస్తారు. ఆ మార్కులొస్తే నాకు ఉద్యోగాలొస్తాయి. తిండి సంపాదించడం కోసం ఇన్నేళ్ళు ఇంత శ్రమపడి చదవాలా? నాకసలీ సమాజం అంతా అసహజంగా అనిపిస్తోంది. తిండి సంపాదించడం కోసం బ్రతుకంతా సంకెళ్లలో గడిపేస్తున్నామనిపిస్తోంది. పశువులు, పక్షులు ఎంత హాయిగా, స్వేచ్ఛగా బ్రతుకుతున్నాయో చూడండి. మనం....పంజరంలో పక్షి రెక్కలు ఆడించి 'ఆహా ఎంత బాగా ఎగుర్తున్నాను?' అనుకుంటుందట. ఇనుప నీకులను తాకి విప్లవం లేవదీస్తున్నానని భ్రమపడుతుందిట. మన బ్రతుకులూ అంతే అనిపిస్తున్నాయి. అందుకే నేను నా ఇష్టం వచ్చినట్లు బ్రతుకు

తున్నాను.''

ఇలా ఒక్కొక్క విషయం గురించి అతని అభిప్రాయం వింటూంటే నాకు ఆశ్చర్యం పెరిగిపోసాగింది. జులాయిలా కనిపించే పిల్లవాడిలో ఇంత తీవ్రమైన ఆలోచనలుంటాయని ఊహించలేదు కూడా.

''నాకు మనుషులు డబ్బు వెంట పడడం చూస్తుంటే అసహ్యం అనిపిస్తోంది. ఏం చేసుకుంటారు డబ్బు? నాన్నకి నేనే ఉద్యోగం సంపాదించేయాలని ఉంది. కానీ నాలుగు డబ్బులు కోసం నన్ను నేను ఖైదు చేసుకుంటున్న భావన, నా చుట్టూ పంజరాలను నేనే నిర్మించుకుంటున్న భావన కలుగుతుంది నాకీ ఉద్యోగాలను చూస్తుంటే.''

మాటల్లో ప్రేమ ప్రసక్తి వచ్చింది.

ఆ ప్రసక్తి రాగానే విష్ణు కళ్లల్లో అదోరకమైన భావం కదలాడింది.

''నాకు అదేమిటో తెలియదుగానీ ప్రతి అమ్మాయిలో అద్భుతమైన అందం కనబడుతుంది. ఆ అందం ఇదీ అని చెప్పలేను. ఒకరి కళ్ళు చూస్తే శరీరం మరిగిపోతుంది. నాకు ఆవిరై పోవాలనిపిస్తుంది. మరొకరి నడక చూస్తుంటే ఆ క్షణం అక్కడే ప్రాణాలు విడిచేయాలనిపిస్తుంది. ఇంకొకరి శరీర లావణ్యం చూస్తుంటే... ఇలా ఇదంతా చూస్తూ ఏం చేయాలో తోచక, చేతకాక చూస్తున్న నామీద నాకే జాలి వేస్తుంది. కానీ...కానీ ఏ అందం సంపూర్ణంగా అనిపించదు. ప్రతిచోటా ఏదో ఒక లోపం కనిపిస్తుంది. ఆ లోపం అర్థంకాక బాధతో మెలి తిరుగుతుంది మనసు. ఒకవంక అద్భుతమైన అందాన్ని చూసి ఆనందం, మరోవంక ఆ అందంలో లోపంవల్ల అర్థం కాని వేదన. అందుకే వారి సాంగత్యంకోసం తపించిపోతాను. కానీ వారి ప్రవర్తనల్లో, చర్యల్లో నిగూఢంగా కనిపించే ఆత్మవంచన, కృత్రిమత్వం చూసి దూరం పారిపోతాను.''

అతనలా ఆవేశంగా మాట్లాడిన తరువాత గదిలో ఎవ్వరూ ఏమీ మాట్లాడలేదు.

చాలాసేపటి మౌనం తరువాత విష్ణే మాట్లాడడం ప్రారంభించాడు.

''నాకు ఈ ప్రపంచాన్ని చూస్తుంటే విచిత్రం అనిపిస్తుంది. ఈ మనుషులను చూస్తుంటే జాలి అనిపిస్తుంది. నాలో ఏదో శక్తి నిద్రాణమై వున్నట్లు, అది జాగృతం అయ్యేందుకు తపన పడుతున్నట్లు తోస్తోంది. అది నిద్రలో కదిలినప్పుడల్లా ఏదో తీవ్రమైన వేదన కలుగుతుంది. ఇది నా జీవితం కాదని మనసుకు తోస్తుంది. ఈ నరకం, ఈ వేదనలు, రోదనలు, ఆరాటాలు... నాకు హాయిగా అన్నిటికీ దూరంగా, ప్రశాంతంగా ఓ విరగబూసిన పూలతోటలో, చెట్టు నుండి రాలిపడే పూల తివాచీ మీద పడుకుని ఆకాశంలో ప్రకృతి కుంచెతో గీసే చిత్ర విచిత్ర దృశ్యాలను చూస్తూ, గలగల పారే సెలయేటి నీటి గలగలలు వింటూ ప్రకృతిలో సమన్వయం సాధించడం తప్ప మనిషి జీవితానికేం అర్థం ఉందో తెలియడంలేదు. ఇదిగో ఇది తెలియక చిరాకు కలుగుతుంది. ఆ ఆవేదనను మరచిపోయేందుకు నా ప్రయత్నాలు నేను చేస్తుంటే మా నాన్నగారు తన తాపత్రయంకొద్దీ అనవసరంగా బాధపడుతున్నారు.''

అంతా విని శ్రీనాథ్ నిట్టూర్చాడు.

విష్ణు మాటలు విని నాలోకి నేను చూసుకోసాగాను. విష్ణు మాటలు నా హృదయలోతుల్లో ప్రకంపనలు కలిగించాయి. ఈ లోకంలో మనుషులు అందరికీ కోరికలుంటాయి. తరచి చూస్తే అందరి కోరికల్లో ఆనంద భావన అంతస్సూత్రంగా వుంటుంది. కొందరికి తమ కోరికల రూపు స్పష్టంగా తెలియదు. ఇంకొందరికి ఆ రూపు తెలిసినా దాన్ని గుర్తించేందుకు ఇష్టపడరు. తన కలను తెలుసుకుని దాన్ని నిజం చేసుకోవాలని తపన పడే అతి తక్కువమందిలో కలను నిజం చేసుకునే వారెందరు? ఒకరో, ఇద్దరో! ఆలోచనల్లోపడి శ్రీనాథ్

ప్రతి అమ్మాయిలో అద్భుతమైన అందం కనబడుతుంది. ఆ అందం ఇదీ అని చెప్పలేను. ఒకరి కళ్ళు చూస్తే శరీరం మరిగిపోతుంది. నాకు ఆవిరై పోవాలనిపిస్తుంది. మరొకరి నడక చూస్తుంటే ఆ క్షణం అక్కడే ప్రాణాలు విడిచేయాలనిపిస్తుంది. ఇంకొకరి శరీర లావణ్యం చూస్తుంటే... ఇలా ఇదంతా చూస్తూ ఏం చేయాలో తోచక, చేతకాక చూస్తున్న నామీద నాకే జాలి వేస్తుంది. కానీ...కానీ ఏ అందం సంపూర్ణంగా అనిపించదు. ప్రతిచోటా ఏదో ఒక లోపం కనిపిస్తుంది. ఆ లోపం అర్థంకాక బాధతో మెలి తిరుగుతుంది

మాటలు వినలేదు. నేను వినేసరికి శ్రీనాథ్ అంటున్నాడు. ''సమస్యలనుంచి పారిపోతే పరిష్కారం దొరకదు. సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలి. ఆవేదనను మరచిపోయేందుకు, నిన్ను నువ్వు మరచిపోయే ప్రయత్నం చేయడం అసహజం. అసహజాలవల్ల ఆనందంరాదు. అది అనర్థదాయకం. నిన్ను నువ్వు తెలుసుకునే ప్రయత్నం చేయి. ఆనందం అదే నిన్ను వెతుక్కుంటూ వస్తుంది.''

విష్ణు తల వంచుకున్నాడు. ఏదో ఆలోచిస్తున్నట్లున్నాడు. కాస్సేపటికి ఏదో నిశ్చయానికి వచ్చినవాడిలా లేచాడు. మరో మాట లేకుండా మౌనంగా వెళ్లిపోయాడు. నేను శ్రీనాథ్‌వైపు చూసాను.

''నిజంగా బయట కనిపించే మనిషి వేరు. లోపల ఉండే మనిషి వేరు కదా. అతని బాహ్య చర్యలు చూస్తే మన ప్రామాణికాల ప్రకారం చెడ్డవారనుకుంటాం. కానీ లోపల ఆలోచనలు, బయటి ప్రవర్తన పరస్పర విరుద్ధం'' నా ఆలోచనను చెప్పాను.

శ్రీనాథ్ నవ్వాడు.

''మనమంతా సూర్యుడి నుంచి వేరైన కిరణాల్లాంటి వారం. ఎవరెవరి పరిధిలో వారి వారి పద్ధతిలో ప్రయాణ గమ్యాన్ని అన్వేషిస్తున్న వాళ్ళం. ఒక వ్యక్తిలోని భౌతిక విషయ లాలసత, ముఖ్యంగా తీవ్రమైన కామ వాంఛ, అతని ఆత్మ తనని తాను అ... దుకు పడే తీవ్రమైన తపనకు నిదర్శనం. అయితే ఆ వాంఛను దాటి వ్యక్తి పరమాత్మను దర్శిస్తాడా... ప్రలోభంలో పడి కొట్టుకుపోతాడా అన్నది ... సంస్కారంమీద, ఆ పూర్వ జన్మ వాసనలమీద ఆధారపడి వుంటుంది'' గంభీరంగా అన్నాడు శ్రీనాథ్.

''విష్ణు సన్యాసి అవుతాడా?''

''ఏమో కాలమే చెప్పాలి. ఇతని జాతకంలో సన్యాసి యోగం వుంది. కానీ ఏమాత్రం అటూ ఇటయినా మహా భోగి అయ్యే సూచనలు ఉన్నాయి.''

తరువాత కొన్నాళ్ళకి విష్ణు ఇల్లు వదిలి వెళ్లిపోయాడని తెలిసింది. వాళ్ళ నాన్నగారు వచ్చి శ్రీనాథ్‌ను నానా తిట్లు తిట్టి వెళ్లారు.

ఆ తరువాత కొన్నాళ్లకి విష్ణు ఆలోచనలు మరుగున పడిపోయాయి.

మళ్ళీ ఇప్పుడు, ఇన్నాళ్ళకు వచ్చాడు ఇలా!

• • •

''ఇప్పుడెలా వున్నారు?'' అడిగాడు శ్రీనాథ్.

విష్ణు నవ్వాడు.

''హాయిగా వున్నాను. ఓ ఆఫీసులో ప్యూన్ ఉద్యోగం చేస్తున్నాను. తిండికి సరిపడ జీతం వస్తుంది. పెళ్లి చేసుకున్నాను. ఓ పిల్లవాడు. ప్రశాంతంగా, హాయిగా వున్నాను.''

అతని మాటల్లోనే ఒకరకమైన సంతృప్తి ధ్వనిస్తోంది. కాస్సేపు మామూలు మాటలు మాట్లాడి వెళ్లిపోయాడు విష్ణు.

''ఇతడు సన్యాసి అవుతాడన్నావు. హాయిగా ఉద్యోగం, పెళ్లి, పిల్లలు అంటున్నాడు'' అనుమానంగా అడిగాను ''నువ్వు చెప్పింది తప్పు అయినట్టేనా?''

నవ్వాడు శ్రీనాథ్.

''సన్యాసి అంటే గెడ్డం పెంచి, కాషాయ వస్త్రాలు ధరించి శిష్యులను ప్రోగు చేసుకోవాల్సిన అవసరం లేదు. సుళ్ళు తిరిగే నదీ ప్రవాహ మధ్యలో ఉంటూ తన అస్తిత్వాన్ని నిలుపుకునేవాడు సన్యాసి. అతడిని చూడు. గతంలో వున్న ఆవేదన, అసంతృప్తులు ఇప్పుడు లేవు. అతనిలో కోరికలు లేవు. అత్యాశలు లేవు. అతనిలో సంతృప్తి వుంది. విజ్ఞానం వుంది. తనని తాను అర్థం చేసుకున్నాడు. ప్రపంచాన్ని అర్థం చేసుకున్నాడు. బ్రతికేందుకు అవసరమైనంత సంపాదిస్తున్నాడు. తన ధర్మం ప్రకారం భార్యను ప్రేమిస్తున్నాడు. సంతానాన్ని కన్నాడు. కానీ దేనికీ అంటకుండా హాయిగా, ప్రశాంతంగా వున్నాడు. అంతకన్నా మించిన సన్యాసయోగం ఇంకేముంది?''

– కస్తూరి మురళీకృష్ణ
నేమాని నరసింహశాస్త్రి